PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక 246 | పేజీలు : 8 | వెల రూ.5 | బుధవారం 30.09.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated to All Districts of Telangana and Andhra Pradesh




WANTED REPORTERS

## తెలంగాణలో 92 లక్షల మందికి 'ఎస్ఐఆర్' నోటీసులు

### 87.85 లక్షల మందికి నోటీసులు జారీ.. 58.97 లక్షల మంది హియరింగ్ పూర్తి

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) కొనసాగుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 92,88,180 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 87,85,739 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన (సీఈవో) అధికారి సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు సంబంధించి విచారణ ప్రక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు 58,97,432 మంది ఓటర్ల హియరింగ్ పూర్తయినట్లు సీఈవో తెలిపారు. వీరిలో 45,54,236 మంది ఓటర్లు తుది ఓటరు జాబితాలో కొనసాగేందుకు అర్హులుగా నిర్ధారించినట్లు వివరించారు. ఓటర్ల వివరాల పరిశీలన, అర్హతల నిర్ధారణ, అవసరమైన పత్రాల పరిశీలన వంటి ప్రక్రియలను నిబంధనల ప్రకారం పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మిగిలిన ఓటర్లకు సంబంధించిన విచారణను కూడా పూర్తి చేసి తదుపరి ప్రక్రియను కొనసాగించనున్నారు.




## తుమ్మిడిహట్టి అనుమతులు త్వరగా ఇప్పించండి

- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మహారాష్ట్రతో ఒప్పందానికి చొరవ చూపాలని కోరిన సీఎం
- పలు సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపైనా చర్చ



ఢిల్లీ – ప్రభాత సూర్యుడు: తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరగా అనుమతులు లభించేలా చొరవ తీసుకోవాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. మహారాష్ట్ర ప్రభుత్వం కోరిన సమాచారాన్ని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం సమర్పించిందని తెలిపారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ౦152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు ఇరు రాష్ట్రాల మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ చేపడుతున్న పలు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, అంతర్రాష్ట్ర అంశాలపై చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ప్రతిపాదిత స్థాయిలో నిర్మిస్తే అక్కడి నుంచి ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశం ఉంటుందని సీఎం వివరించారు. దీనివల్ల నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం, వ్యయం తగ్గుతాయని తెలిపారు.

**పలు ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు**

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (ూ=ాూ×ూ), డిండి ఎత్తిపోతల పథకం (ఊూ×ూ), సీతారామ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు (ూాపీ్రా), గౌరవెల్లి రిజర్వాయర్‌కు పర్యావరణ అనుమతులు త్వరగా మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి కోరారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పర్యావరణ అనుమతులకు కేంద్రం మార్గదర్శకాలు జారీ చేయనున్నందున, తెలంగాణ ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనుమతుల జాప్యం కారణంగా ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**సమ్మక్కసాగర్‌పై పెండింగ్ అనుమతులు**

సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించినట్లు తెలిపారు. నీటిపారుదల 3లో

## చరిత్ర సృష్టించిన బోధన శివానందన్

### అతి పిన్న వయస్కురాలైన మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు



హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: భారత సంతతికి చెందిన 11 ఏళ్ల చెస్ ప్రతిభ బోధన శివానందన్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలైన మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు నెలకొల్పింది. ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో ముగిసిన 46వ చెస్ ఒలింపియాడ్‌లో ఇంగ్లండ్ తరఫున బరిలోకి దిగిన బోధన 8 పాయింట్లు సాధించి తన మూడో డబ్ల్యూజీఎం నార్మ్‌ను పూర్తి చేసింది. దీంతో మహిళా గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌కు అవసరమైన అర్హతలు సాధించింది. ఇప్పటివరకు 12 ఏళ్ల వయసులో ఈ టైటిల్ సాధించిన కటెరీనా లాగ్నో పేరిట ఉన్న రికార్డును బోధన అధిగమించింది. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న బోధన భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించే దిశగా ముందుకు సాగుతోంది.

## సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంపానెల్‌మెంట్ పాలసీ

### ప్రభుత్వ పథకాల ప్రచారానికి ఇన్‌ఫ్లుయెన్సర్ల వినియోగం




అమరావతి – ప్రభాత సూర్యుడు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంపానెల్‌మెంట్ పాలసీని అమల్లోకి తీసుకొచ్చింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల గుర్తింపు, ధృవీకరణ, ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తూ జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా వేదికలను వినియోగించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కమ్యూనికేషన్‌ను మరింత బలోపేతం చేయడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది.



## జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు పదోన్నతి

### సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించేందుకు కొలీజియం సిఫారసు

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించే ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఆయనతో పాటు మరో ఇద్దరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌తో పాటు గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ పేర్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కొలీజియం సిఫారసు చేసింది. కొలీజియం సిఫారసుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి, రాష్ట్రపతి నియామక ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం ఈ నియామకాలు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టుకు వెళ్లిన అనంతరం తెలంగాణ హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని నియమించాల్సి ఉంటుంది.





**STATEMENT**

The Supreme Court Collegium in its meeting held on 28th September, 2026 has recommended elevation of the following Chief Justices of the High Courts as Judges in the Supreme Court:

(i) Mrs. Justice Sunita Agarwal
Chief Justice, High Court of Gujarat
(PHC: Allahabad)

(ii) Mr. Justice Devendra Kumar Upadhyaya
Chief Justice, High Court of Delhi
(PHC: Allahabad)

(iii) Mr. Justice Aparesh Kumar Singh
Chief Justice, High Court for the State of Telangana
(PHC: Jharkhand)

**************



## మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

### ఢిల్లీలో ఆయన జ్ఞాపకార్థం విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అందించి గౌరవించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థం దేశ రాజధాని ఢిల్లీలో సముచితమైన విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ స్మారక పార్క్‌ను, ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి, ఆర్థికవేత్త మోహన్ గురుస్వామి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు నాయకత్వంలో మన్మోహన్ సింగ్ ఆర్థిక సరళీకరణ విధానాలను అమలు చేశారని గుర్తుచేశారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఆర్థిక సలహాదారుగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన అందించిన సేవలను సీఎం 2లో

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. రెండు పేర్లపై ఉత్కంఠ

### పరిశీలనలో సామ రామ్మోహన్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి పేర్లు

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: తెలంగాణలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు కొనసాగుతోంది. హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డి, నల్గొండ–వరంగల్–ఖమ్మం స్థానానికి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే వీరి అభ్యర్థిత్వంపై ఇంకా అధికారికంగా తుది నిర్ణయం వెలువడలేదు. రెండు స్థానాలకు సంబంధించి టీపీసీసీ మూడు పేర్ల చొప్పున ఏఐసీసీకి పంపినట్లు తాజా సమాచారం. నల్గొండ–వరంగల్–ఖమ్మం స్థానానికి సర్వోత్తమ్ రెడ్డితో పాటు పీవీ శ్రీనివాస్, చనగాని దయాకర్ పేర్లు, హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డితో పాటు మన్నె జీవన్ రెడ్డి, గౌరి సతీశ్ పేర్లు జాబితాలో ఉన్నాయి. ఈ పేర్లలో ఒక్కో స్థానం నుంచి అభ్యర్థులను ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ నెల 29న ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం సందర్భంగా అభ్యర్థుల ఎంపికపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.






# అనుమతులు నిల్.. నకిలీ వైద్యం ఫుల్!

## చిరోప్రాక్టిక్ పేరుతో బొక్కల వైద్యం?

- అనుమతులు లేకుండానే వైద్య సేవలు!
- నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్కు, ల్యాబ్‌లు
- అక్రమ వైద్య కేంద్రాలపై మరిన్ని తనిఖీలకు డిమాండ్

రంగారెడ్డి -- ప్రభాత సూర్యుడు : ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్కు, రిహాబిలేషన్ సెంటర్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధంగా నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మంగళవారం ఎల్బీనగర్ పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫిజియో షైన్ ఆర్థో రిహాబిటేషన్ సెంటర్, యువ స్పెషాలిటీ క్లినిక్, అగస్త్య క్లినిక్‌తో పాటు డయాగ్నస్టిక్ కేంద్రాలపై అధికారులు తనిఖీలు చేపట్టారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన కొన్ని క్లినిక్కు, ల్యాబ్‌లను అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు.

### రెండేళ్లుగా అనుమతులు లేవంటున్న అధికారులు

ఫిజియో షైన్ ఆర్థో రిహాబిటేషన్ సెంటర్‌లో గత రెండేళ్లుగా అవసరమైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే సేవలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ స్వర్ణకుమారి తెలిపారు. గుర్తింపు, అనుమతులకు సంబంధించిన నిబంధనలను పాటించకుండా వైద్య సేవలు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా అవుట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ సేవలు కూడా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ స్వర్ణకుమారి వెల్లడించారు.

### ప్రభుత్వ ఆదాయానికి గండి?

అనుమతులు లేకుండా వైద్య సేవలు నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఫీజులు, ఇతర ఆదాయాలపై ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు, అనుమతులు లేకుండా వైద్య సేవలు అందించే కేంద్రాలపై మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. నగర పరిధిలో అనుమతులు లేని వైద్య కేంద్రాలు, నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందిస్తున్న కేంద్రాలు, అర్హతలు లేని వ్యక్తులు వైద్యం చేస్తున్నారన్న ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### సీజ్ చేసిన కేంద్రాల భవిష్యత్తు ఏమిటి?

తనిఖీల్లో సీజ్ చేసిన వైద్య కేంద్రాలపై అధికారులు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. కేవలం సీజ్ చేయడంతో సరిపెడతారా? లేక నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి, భారీ జరిమానాలు విధించి, అనుమతులు లేని కేంద్రాలపై తదుపరి చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సి ఉంది. అనుమతులు లేకుండా వైద్య సేవలు నిర్వహించే కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ తనిఖీల్లో డీఎంహెచ్ఓ డాక్టర్ స్వర్ణకుమారి, డెమో మంజుల, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ రెడ్డి, అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు తీవ్రమైన అనారోగ్యం ఎదురైతే చికిత్స ఖర్చులు పెద్ద భారంగా మారడం సహజం. ముఖ్యంగా గుండె, కిడ్నీ, క్యాన్సర్, ప్రమాదాలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు లక్షల రూపాయలు అవసరమయ్యే పరిస్థితుల్లో ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకాలు ఎంతో కీలకంగా మారుతున్నాయి. తెలంగాణలో అమలవుతున్న ఆరోగ్యశ్రీ పథకం ఇలాంటి కుటుంబాలకు ఒక ముఖ్యమైన ఆర్థిక అండగా నిలుస్తోంది. అయితే పథకం ఉద్దేశం ఎంత మంచిదైనా, దాని అమలులో ఎదురయ్యే సమస్యలను నిరంతరం పరిష్కరిస్తేనే ప్రజలకు పూర్తి ప్రయోజనం అందుతుంది. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో చికిత్సకు సంబంధించిన సమాచారం, అనుమతులు, ఆస్పత్రుల ఎంపిక, అవసరమైన వైద్య సేవల లభ్యత వంటి అంశాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోతే, దాని ప్రభావం రోగులపై పడే అవకాశం ఉంది. ప్రభుత్వం, ఆస్పత్రుల మధ్య ఆర్థిక వ్యవహారాల సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించాలి. పేద రోగి ఆస్పత్రి గేటు వద్దకు వెళ్లిన తర్వాత పథకం వర్తిస్తుందా లేదా అనే అనిశ్చితి ఉండకూడదు. ఏ చికిత్సకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది, ఎక్కడ అందుబాటులో ఉంది, ఎలాంటి పత్రాలు అవసరం వంటి వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అందుబాటులో ఉంచాలి. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ఆస్పత్రులపై కూడా నిరంతర పర్యవేక్షణ అవసరం. రోగులకు అవసరమైన వైద్యం అందించకుండా అనవసర పరీక్షలు చేయడం, అదనపు ఖర్చులు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు వస్తే వాటిపై వేగంగా విచారణ జరపాలి. అదే సమయంలో నిజాయితీగా సేవలు అందిస్తున్న ఆస్పత్రులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రోగి హక్కులు, ఆస్పత్రుల ఆర్థిక సాధ్యత రెండింటినీ సమతుల్యం చేయడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రులను కూడా మరింత బలోపేతం చేయడం ఆరోగ్యశ్రీ విజయానికి కీలకం. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మందులు, అత్యవసర

# అక్రమ నిర్మాణాలపై ఎంఎంసీ కొరడా

## నాగోల్ సర్కిల్‌లో పలు నిర్మాణాల కూల్చివేతలు




పెద్ద అంబర్‌పేట్ - ప్రభాత సూర్యుడు: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) నాగోల్ సర్కిల్ పరిధిలో అనుమతి లేని నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. మున్సిపల్ ప్లాన్ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న భవనాలపై ప్రత్యేక దృష్టి సారించిన పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారులు పలు చోట్ల నిర్మాణాలను కూల్చివేశారు. కుంట్లూర్ చౌరస్తా సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న మూడో అంతస్తు కోసం ఏర్పాటు చేసిన పిల్లర్లను కూల్చివేశారు. పెద్ద అంబర్‌పేట్-పసుమాముల రోడ్డులో అనుమతి లేకుండా అదనపు అంతస్తు నిర్మాణం చేపడుతున్నట్లు గుర్తించి అధికారులు, పైఅంతస్తు పిల్లర్లతో పాటు స్లాబ్ నిర్మాణానికి ఏర్పాటు చేసిన సెంట్రింగ్, ఇతర నిర్మాణ ఏర్పాట్లను తొలగించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా, మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించినా కఠిన చర్యలు తప్పవని ఎంఎంసీ అధికారులు హెచ్చరించారు. అక్రమ నిర్మాణాల విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డిప్యూటీ కమిషనర్ సంపత్‌కుమార్ ఆదేశాలతో, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రతాప్ పర్యవేక్షణలో ఈ కూల్చివేతలు చేపట్టారు. వార్డు ఆఫీసర్లు సాయికృష్ణ, సాయితేజ, చైతన్యల్లు రాజు, మహేష్, తరుణ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



పేద, మధ్యతరగతి కుటుంబాలకు తీవ్రమైన అనారోగ్యం ఎదురైతే చికిత్స ఖర్చులు పెద్ద భారంగా మారడం సహజం. ముఖ్యంగా గుండె, కిడ్నీ, క్యాన్సర్, ప్రమాదాలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు లక్షల రూపాయలు అవసరమయ్యే పరిస్థితుల్లో ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకాలు ఎంతో కీలకంగా మారుతున్నాయి. తెలంగాణలో అమలవుతున్న ఆరోగ్యశ్రీ పథకం ఇలాంటి కుటుంబాలకు ఒక ముఖ్యమైన ఆర్థిక అండగా నిలుస్తోంది. అయితే పథకం ఉద్దేశం ఎంత మంచిదైనా, దాని అమలులో ఎదురయ్యే సమస్యలను నిరంతరం పరిష్కరిస్తేనే ప్రజలకు పూర్తి ప్రయోజనం అందుతుంది. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో చికిత్సకు సంబంధించిన సమాచారం, అనుమతులు, ఆస్పత్రుల ఎంపిక, అవసరమైన వైద్య సేవల లభ్యత వంటి అంశాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోతే, దాని ప్రభావం రోగులపై పడే అవకాశం ఉంది. ప్రభుత్వం, ఆస్పత్రుల మధ్య ఆర్థిక వ్యవహారాల సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించాలి. పేద రోగి ఆస్పత్రి గేటు వద్దకు వెళ్లిన తర్వాత పథకం వర్తిస్తుందా లేదా అనే అనిశ్చితి ఉండకూడదు. ఏ చికిత్సకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది, ఎక్కడ అందుబాటులో ఉంది, ఎలాంటి పత్రాలు అవసరం వంటి వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అందుబాటులో ఉంచాలి. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ఆస్పత్రులపై కూడా నిరంతర పర్యవేక్షణ అవసరం. రోగులకు అవసరమైన వైద్యం అందించకుండా అనవసర పరీక్షలు చేయడం, అదనపు ఖర్చులు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు వస్తే వాటిపై వేగంగా విచారణ జరపాలి. అదే సమయంలో నిజాయితీగా సేవలు అందిస్తున్న ఆస్పత్రులకు చెల్లింపులు

# అర్హులైన ఓటర్ల హక్కులు పరిరక్షించాలి



మొదటి పేజీ తరువాయి

విద్య, నైపుణ్యాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల ఆధారంగా తెలంగాణను అభివృద్ధి చేసి దేశ ప్రగతిలో కీలక భాగస్వామిగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. యువతకు విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అందించడంపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, నర్సరీ విద్య వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విద్యా రంగంలో సంస్కరణలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రాంతీయ భాషతో పాటు ఇంగ్లీష్‌పై కూడా విద్యార్థులకు పట్టు సాధించేలా విద్యా విధానం ఉండాలని అన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు భాష, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 12వ తరగతి తర్వాత విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు.

## సీజ్ చేసిన బ్యాంకు ఖాతాల నుంచి లావాదేవీలకు అనుమతి
## రూ.3 కోట్ల నగదు అన్‌ఫ్రీజ్‌కు నిరాకరణ

అనుమతించాలని ఆయన తరఫు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించారు. వాదనలు పరిశీలించిన న్యాయస్థానం ఖాతాల వినియోగానికి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఖాతాల్లో నిల్వ ఉన్న సుమారు రూ.3 కోట్ల నగదుపై మాత్రం కోర్టు అన్‌ఫ్రీజ్ ఆదేశాలు ఇవ్వలేదు. ఆ మొత్తాన్ని ప్రస్తుతానికి సీజ్ చేసిన స్థితిలోనే కొనసాగించాలని స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో ఖాతాల నిర్వహణకు అనుమతి లభించినప్పటికీ, రూ.3 కోట్ల నగదుపై ఐబొమ్మ రవికి ఊరట దక్కలేదు.




# మోదీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

## గర్భిణీలు, రోగులకు పండ్ల పంపిణీ



హయత్‌నగర్ - ప్రభాత సూర్యుడు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గర్భిణీలు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పేదలు, అవసరమైన వారికి సహాయం అందించడమే లక్ష్యంగా ప్రజాసేవలో నిరంతరం కొనసాగుతామని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, గర్భిణీలు, రోగులు, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో దేశ ప్రజలకు మరెన్నో సంవత్సరాలు సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హయత్‌నగర్, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింహ, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు జంగా రెడ్డి, అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, అభిలాష్, హ్రీరితిక్ తదితరులు పాల్గొన్నారు.



# బహుజనుల బాణాన్ని.. యువత యుద్ధ నినాదాన్ని

మొదటి పేజీ తరువాయి



అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం వినియోగించుకోవడం లేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే జూరాల నుంచి నీటిని తీసుకెళ్లి ఇబ్రహీంపట్నం వరకు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తానని, అది సాధించలేకపోతే తన పేరు మార్చుకుంటానని సవాల్ చేశారు. రైతుల సమస్యలను కూడా కవిత ప్రస్తావించారు. యూరియా, సాగునీరు, విద్యుత్, రైతు భరోసా, మద్దతు ధర, బోనస్ కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో గద్వాల ప్రాంతంలో పంటకు మద్దతు ధర లభించక రైతు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటనను ప్రస్తావిస్తూ, రైతులు మళ్లీ అలాంటి పరిస్థితుల్లోకి వెళ్లకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో సామాజిక అన్యాయం కొనసాగుతోందని కవిత ఆరోపించారు. ముదిరాజ్, ముస్లిం, నేతన్న, గీతన్న వర్గాలకు జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ఎస్సీ వర్గాల్లోని వివిధ సమూహాలతో పాటు లంబాడీలు, ముస్లింలకు కూడా తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. లగచర్ల ఘటన, మక్తల్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలపై కూడా ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తనపై వస్తున్న రాజకీయ విమర్శలకు కవిత స్పందిస్తూ.. తాను కాంగ్రెస్ వదిలిన బాణం కాదని, బీఆర్ఎస్ వదిలిన బాణం కాదని, బీజేపీ బాణం కూడా కాదని అన్నారు. తాను బహుజనుల బాణాన్ని, యువత యుద్ధ నినాదాన్ని అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలతో ముందుకు సాగుతున్న వీరవనితగా తనను తాను అభివర్ణించుకున్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే ప్రధాని మోదీ, కేసీఆర్, రేవంత్‌రెడ్డితో రాజకీయంగా పోరాడతానని కవిత అన్నారు. ఎవరి మద్దతు లేకుండానే ఒక మహిళ రాజకీయంగా ఎదగగలదని నిరూపిస్తానని చెప్పారు. తెలంగాణలో మహిళా నాయకత్వానికి మరిన్ని అవకాశాలు రావాలని, మాతృస్వామ్య భావనతో ప్రజా పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. కొడంగల్ పరిధిలోని కొన్ని మండలాల్లో అక్షరాస్యత రేటు తక్కువగా ఉందని పేర్కొంటూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ముఖ్యమంత్రికి మరో రెండేళ్ల సమయం మాత్రమే ఉందని, ఇప్పటికైనా ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే స్థానాలు ఇచ్చినా ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని కవిత విమర్శించారు. ఇసుక, మట్టి, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఆమె ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులు, ఉద్యోగులు, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లేదని అన్నారు. బహుజన రాజ్యం కోసం ప్రజలు తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తామని కవిత పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## ఆరోగ్యశ్రీకి మరింత భరోసా అవసరం



పేద, మధ్యతరగతి కుటుంబాలకు తీవ్రమైన అనారోగ్యం ఎదురైతే చికిత్స ఖర్చులు పెద్ద భారంగా మారడం సహజం. ముఖ్యంగా గుండె, కిడ్నీ, క్యాన్సర్, ప్రమాదాలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు లక్షల రూపాయలు అవసరమయ్యే పరిస్థితుల్లో ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకాలు ఎంతో కీలకంగా మారుతున్నాయి. తెలంగాణలో అమలవుతున్న ఆరోగ్యశ్రీ పథకం ఇలాంటి కుటుంబాలకు ఒక ముఖ్యమైన ఆర్థిక అండగా నిలుస్తోంది. అయితే పథకం ఉద్దేశం ఎంత మంచిదైనా, దాని అమలులో ఎదురయ్యే సమస్యలను నిరంతరం పరిష్కరిస్తేనే ప్రజలకు పూర్తి ప్రయోజనం అందుతుంది. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో చికిత్సకు సంబంధించిన సమాచారం, అనుమతులు, ఆస్పత్రుల ఎంపిక, అవసరమైన వైద్య సేవల లభ్యత వంటి అంశాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోతే, దాని ప్రభావం రోగులపై పడే అవకాశం ఉంది. ప్రభుత్వం, ఆస్పత్రుల మధ్య ఆర్థిక వ్యవహారాల సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించాలి. పేద రోగి ఆస్పత్రి గేటు వద్దకు వెళ్లిన తర్వాత పథకం వర్తిస్తుందా లేదా అనే అనిశ్చితి ఉండకూడదు. ఏ చికిత్సకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది, ఎక్కడ అందుబాటులో ఉంది, ఎలాంటి పత్రాలు అవసరం వంటి వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అందుబాటులో ఉంచాలి. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ఆస్పత్రులపై కూడా నిరంతర పర్యవేక్షణ అవసరం. రోగులకు అవసరమైన వైద్యం అందించకుండా అనవసర పరీక్షలు చేయడం, అదనపు ఖర్చులు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు వస్తే వాటిపై వేగంగా విచారణ జరపాలి. అదే సమయంలో నిజాయితీగా సేవలు అందిస్తున్న ఆస్పత్రులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రోగి హక్కులు, ఆస్పత్రుల ఆర్థిక సాధ్యత రెండింటినీ సమతుల్యం చేయడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రులను కూడా మరింత బలోపేతం చేయడం ఆరోగ్యశ్రీ విజయానికి కీలకం. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మందులు, అత్యవసర సేవలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉంటే పేదలకు నాణ్యమైన వైద్యం మరింత చేరువవుతుంది. ఆరోగ్యశ్రీ కేవలం చికిత్స ఖర్చును భరించే పథకంగా కాకుండా, పేద కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్య భరోసాగా మారాలి. ఆరోగ్యం విషయంలో ఆలస్యం అంటే ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం. అందుకే ఆరోగ్యశ్రీ సేవల్లో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం పెంచాల్సిన అవసరం ఉంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ఎలాంటి ఆటంకం లేకుండా వైద్యం అందేలా వ్యవస్థను నిరంతరం సమీక్షించాలి. పథకం పరిధిని, సేవల నాణ్యతను, ఆస్పత్రుల నెట్‌వర్క్‌ను అవసరానికి అనుగుణంగా మెరుగుపరుస్తూ ముందుకు సాగాలి. పేదవాడికి అనారోగ్యం వచ్చినప్పుడు అప్పుల కోసం తలుపులు తట్టాల్సిన పరిస్థితి రాకుండా చేయడమే ఆరోగ్యశ్రీ అసలు లక్ష్యం. ఆ లక్ష్యం ఆచరణలోనూ నెరవేరినప్పుడే ఈ పథకం నిజమైన ప్రజారోగ్య భరోసాగా నిలుస్తుంది.

## ఆసియా క్రీడల్లో దుమ్ము లేపిన తెలంగాణ క్రీడాకారిణి

### ఈషా సింగ్‌కు రజత పతకం



హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: తెలంగాణ స్టార్ షూటర్ ఈషా సింగ్ 2026 ఆసియా క్రీడల్లో సత్తా చాటింది. జపాన్‌లోని ఐచి–నగోయాలో జరుగుతున్న క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో రజత పతకం సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో ఈషా 38 పాయింట్లు సాధించింది. చైనాకు చెందిన జియారుయిక్సువాన్ షియావోతో సమాన స్కోరు సాధించినప్పటికీ షూట్‌ఆఫ్‌లో స్వల్ప తేడాతో స్వర్ణ పతకాన్ని కోల్పోయింది. పతకం కోసం జరిగిన వరుస షూట్‌ఆఫ్స్‌లో ఈషా అద్భుత పోరాటం కనబరిచింది. చివరి వరకు ఒత్తిడిని అధిగమిస్తూ రజతాన్ని సొంతం చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఈషా సింగ్ సాధించిన ఈ విజయం తెలంగాణతో పాటు భారత క్రీడాభిమానుల్లో ఆనందం నింపింది. ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## గణేష్ నిమజ్జనానికి NO

### ట్యాంక్‌బండ్‌పై నిషేధ బోర్డులు

### హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఏర్పాటు

### నిమజ్జన ఏర్పాట్ల మధ్య బోర్డులపై భక్తుల అసహనం




హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: ట్యాంక్‌బండ్‌పై గణేష్ నిమజ్జనం చేయకూడదని హెచ్చరిస్తూ నిషేధ బోర్డులు ఏర్పాటు చేశారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇందిరాగాంధీ విగ్రహం నుంచి ఎన్టీఆర్ మార్గంలోని అమరవీరుల స్తూపం వరకు ఈ బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒకవైపు గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు కొనసాగుతుండగా, మరోవైపు నిమజ్జనం చేయకూడదంటూ బోర్డులు ఏర్పాటు చేయడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది కూడా ట్యాంక్‌బండ్‌పై ఇదే తరహాలో నిషేధ బోర్డులు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది కూడా బోర్డులు వెలియడంతో నిమజ్జనం విషయంలో తదుపరి పరిణామాలపై ఉత్కంఠ నెలకొంది.

## ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్లలో ఎలా అరెస్ట్ చేస్తారు ?

### నోటీసులు ఇచ్చి దర్యాప్తు చేయాలని ఆదేశం

### ఎర్రవెల్లి పసుపు నీళ్ల కేసులో అరెస్టులపై హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: ఎర్రవెల్లి పసుపు నీళ్ల వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. నిందితులకు నోటీసులు జారీ చేసి దర్యాప్తు కొనసాగించాలని పోలీసులను ఆదేశించినట్లు సమాచారం. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్ట్ చేస్తారని హైకోర్టు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అరెస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాల్సిన అవసరం ఉందని కోర్టు స్పష్టం చేసినట్లు సమాచారం. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అరెస్ట్ చేయొద్దని స్పష్టంగా చెబుతున్నప్పటికీ మళ్లీ నిందితులను ఎలా అరెస్ట్ చేస్తారని హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. నిందితులకు నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టాలని ఆదేశిస్తూ కేసు దర్యాప్తు తీరుపై హైకోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. హైకోర్టు ఆదేశాలతో ఎర్రవెల్లి పసుపు నీళ్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కేసులో తదుపరి దర్యాప్తు ఏ విధంగా కొనసాగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## యూపీఐ వినియోగదారులకు బిగ్ అలర్ట్!

### అక్టోబర్ 15 నుంచి చెల్లింపుల్లో మార్పులు

### వ్యక్తి నుంచి వ్యక్తికి చెల్లింపులు ఉచితమే




హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: యూపీఐ వినియోగదారులకు అక్టోబర్ 15 నుంచి కొత్త మార్పులు అమల్లోకి రానున్నాయి. వ్యక్తి నుంచి మరో వ్యక్తికి చేసే చెల్లింపులు ఉచితంగానే కొనసాగనున్నాయి. అయితే వ్యాపారులకు చేసే కొన్ని చెల్లింపులపై ఇకపై రుసుములు విధించే విధానంలో మార్పులు రానున్నాయి. రూ. 2,000కు మించిన ఎంపిక చేసిన వ్యాపారి చెల్లింపులపై 0.4 శాతం వ్యాపారి రుసుము వర్తించనుంది. ఈ రుసుము వినియోగదారుల నుంచి నేరుగా వసూలు చేయకుండా వ్యాపారులపై విధించే విధంగా నిబంధనలు ఉండనున్నాయి. అయితే సాధారణంగా వ్యక్తిగతంగా చేసే యూపీఐ చెల్లింపులపై వినియోగదారులు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు. కొత్త మార్పులు ప్రధానంగా వ్యాపార సంబంధిత లావాదేవీలకు వర్తించనున్నాయి.



శ్రీవారి పెద్దశేష వాహన సేవ

## తుమ్మిడిహట్టి అనుమతులు త్వరగా ఇప్పించండి

మొదటి పేజీ తరువాయి

– కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
– మహారాష్ట్రతో ఒప్పందానికి చొరవ చూపాలని కోరిన సీఎం
– పలు సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపైనా చర్చ



ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరుపుతోందని వివరించారు.

### టెలీమెట్రీ ఏర్పాటుపై కూడా చర్చ

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటును వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మొదటి దశ టెలీమెట్రీ ఏర్పాటుకు అవసరమైన రూ. 4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిందని తెలిపారు. మొదటి దశతో పాటు రెండో, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను కూడా త్వరగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల) ఆదిత్యనాథ్ దాస్, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు తీవ్రమైన అనారోగ్యం ఎదురైతే చికిత్స ఖర్చులు పెద్ద భారంగా మారడం సహజం. ముఖ్యంగా గుండె, కిడ్నీ, క్యాన్సర్, ప్రమాదాలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు లక్షల రూపాయలు అవసరమయ్యే పరిస్థితుల్లో ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకాలు ఎంతో కీలకంగా మారుతున్నాయి. తెలంగాణలో అమలవుతున్న ఆరోగ్యశ్రీ పథకం ఇలాంటి కుటుంబాలకు ఒక ముఖ్యమైన ఆర్థిక అండగా నిలుస్తోంది. అయితే పథకం ఉద్దేశం ఎంత మంచిదైనా, దాని అమలులో ఎదురయ్యే సమస్యలను నిరంతరం పరిష్కరిస్తేనే ప్రజలకు పూర్తి ప్రయోజనం అందుతుంది. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో చికిత్సకు సంబంధించిన సమాచారం, అనుమతులు, ఆస్పత్రుల ఎంపిక, అవసరమైన వైద్య సేవల లభ్యత వంటి అంశాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోతే, దాని ప్రభావం రోగులపై పడే అవకాశం ఉంది. ప్రభుత్వం, ఆస్పత్రుల మధ్య ఆర్థిక వ్యవహారాల సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించాలి. పేద రోగి ఆస్పత్రి గేటు వద్దకు వెళ్లిన తర్వాత పథకం వర్తిస్తుందా లేదా అనే అనిశ్చితి ఉండకూడదు. ఏ చికిత్సకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది, ఎక్కడ అందుబాటులో ఉంది, ఎలాంటి పత్రాలు అవసరం వంటి వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అందుబాటులో ఉంచాలి. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ఆస్పత్రులపై కూడా నిరంతర పర్యవేక్షణ అవసరం. రోగులకు అవసరమైన వైద్యం అందించకుండా అనవసర పరీక్షలు చేయడం, అదనపు ఖర్చులు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు వస్తే వాటిపై వేగంగా విచారణ జరపాలి. అదే సమయంలో నిజాయితీగా సేవలు అందిస్తున్న ఆస్పత్రులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రోగి హక్కులు, ఆస్పత్రుల ఆర్థిక సాధ్యత రెండింటినీ సమతుల్యం చేయడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రులను కూడా మరింత బలోపేతం చేయడం ఆరోగ్యశ్రీ విజయానికి కీలకం. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మందులు, అత్యవసర సేవలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉంటే పేదలకు నాణ్యమైన వైద్యం మరింత చేరువవుతుంది. ఆరోగ్యశ్రీ కేవలం చికిత్స ఖర్చును భరించే పథకంగా కాకుండా, పేద కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్య భరోసాగా మారాలి. ఆరోగ్యం విషయంలో ఆలస్యం అంటే

## నాలుగు కోట్ల ప్రజల భాగస్వామ్యంతో

మొదటి పేజీ తరువాయి

# ఆధునిక తెలంగాణ నిర్మాణం

ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపామని రేవంత్‌రెడ్డి తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టామని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతులు ప్రారంభించామని చెప్పారు. విద్యార్థులకు అల్పాహారం, పాలు అందించేందుకు రూ. 927 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని, గోషామహల్‌లో రూ. 2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైందని వెల్లడించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని సీఎం తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, ఐటీఐలను అధునాతన సాంకేతిక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. మెట్రో రెండో దశ విస్తరణకు రూ. 38,595 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును 55 కిలోమీటర్ల పరిధిలో చేపడుతున్నామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, పారిశ్రామిక కారిడార్లు, రహదారులు, విమానాశ్రయాల అభివృద్ధితో రాష్ట్ర ముఖచిత్రాన్ని



మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047' ప్రణాళికలను రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. దాదాపు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నెట్–జీరో స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కృత్రిమ మేధ, ఆరోగ్యం, విద్య, విద్యుత్ వాహనాలు, జీవశాస్త్ర రంగాలకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి ఆధునిక, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుదామని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## శ్రీవారికి 15వ సారి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు

### వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్పణ

### రాష్ట్ర ప్రజల క్షేమం, సమృద్ధిగా వర్షాల కోసం ప్రార్థన



తిరుమల – ప్రభాత సూర్యుడు: శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రిగా శ్రీవారికి 15వ సారి పట్టువస్త్రాలు సమర్పించడం ద్వారా చంద్రబాబు నాయుడు అరుదైన రికార్డు నమోదు చేశారు. తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణికి అర్చకులు సంప్రదాయబద్ధంగా పరివట్టం కట్టారు. అనంతరం ముఖ్యమంత్రి వెండి పళ్లెంలో ఉంచిన పట్టువస్త్రాలను తలపై మోస్తూ మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ పట్టువస్త్రాలను గర్భాలయంలో అర్చకులకు సమర్పించారు. శ్రీవారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో ఎం. రవిచంద్ర ముఖ్యమంత్రికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ రూపొందించిన 2027 నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన శ్రీవారికి 15వ సారి పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల క్షేమం, సుఖసంతోషాల కోసం, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా ఎదగాలని కూడా శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. భక్తుల కోసం అనేక సంస్కరణలు చేపడుతూ తిరుమలను ఆలయ సంస్కృతికి ఆదర్శంగా నిలుపుతున్న టీటీడీ పాలకమండలి, అధికారులు, సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. రాత్రి జరిగిన శ్రీవారి పెద్దశేష వాహన సేవలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. శ్రీవారి ఆలయ పరిసరాలు మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నారా లోకేష్, సత్యప్రసాద్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, టీటీడీ అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ది ప్యారడైజ్ ప్రమోషన్స్ షురూ

నాని నటించిన ‘ది ప్యారడైజ్’ విడుదలకు వారం రోజులే ఉండటంతో చిత్రబృందం ప్రమోషన్స్ ప్రారంభించింది. సెప్టెంబర్ 17న చెన్నైలో, 18న బెంగళూరులో, 19న కొచ్చిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 21న హైదరాబాద్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరగనుంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సచివాలయంపై చేయి పెట్టి ఆశీర్వదిస్తున్నట్లుగా...

## అంబేద్కర్ చేయి అందుకున్నట్లుగా...



హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జనం వేళ గణనాథుడి అద్భుత దృశ్యం కంటపడింది. ఒకవైపు తెలంగాణ సచివాలయాన్ని తాకుతూ ఆశీర్వదిస్తున్నట్లుగా, మరోవైపు అంబేద్కర్ విగ్రహం చేయి అందుకున్నట్లుగా కనిపిస్తున్న వినాయకుడి విగ్రహం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.




# ‘ఆకాశంలో ఒక తార’ విడుదల తేదీ ఖరారు

దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తెలుగు చిత్రం ‘ఆకాశంలో ఒక తార’ విడుదల తేదీ ఖరారైంది. ఈ బహుభాషా చిత్రాన్ని నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు.

# ‘మిర్జాపూర్: ది మూవీ’పై హైకోర్టు

‘మిర్జాపూర్: ది మూవీ’లో హింసాత్మక సన్నివేశానికి ‘షూర్‌వీర్’ పాటను నేపథ్య సంగీతంగా ఉపయోగించడంపై ఢిల్లీ హైకోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. ఈ అంశంపై కేంద్ర సెన్సార్ బోర్డు వారం రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదలైంది.




Printed by RATNA GRAPHICS, At H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana.
Published by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS, Printed at HYDERABAD and Pulblished at H.No: 7-83/2, HANUMAN NAGAR, KUNTLOOR, ABDULLAPUR MET MANDAL,Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City,Telangana.
Editor : CHERUKU UPENDAR, E-mail: prabhathasuryudueditor@gmail.com PRGI Reg No : TGTEL/25/A0555